IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# కోయ ఆశ్రిత జాతుల సాంప్రదాయాలు సామాజిక సంస్కృతిక జీవన విధానం - సాహిత్యం పరిశీలన

**వంకా.వరాలబాబు** M.phil

ప్రెసిడెన్సీ కళాశాల(A), మద్రాస్ విశ్వవిద్యాలయం, చెన్నై-600005

# పరిచయము

ఆదివాసి గిరిజన జీవన విధానం ఇంతకుముందు పూర్తి ప్రత్యేకతను సంతరించుకుంటే ఈ మధ్యన బయట ప్రపంచంతో సంబంధాలు పెరిగి తర్వాత మార్పులు త్వరితంగా వస్తున్నాయి. కొన్ని మంచిని కలిగించే మార్పులు అయితే మరికొన్ని వారి ప్రాంతాలను జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి భారత రాజ్యాంగంలో 5 షెడ్యూలు ప్రత్యేకత చట్టాలు గిరిజనులకు అన్ని విధాలైన రక్షణలు కల్పిస్తూ వారు హుందాగా బతికేలా చేసి బయట ప్రాంతాలతో వారు నివసించే ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని చెబుతుంటే అందుకు విరుద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు గిరిజనుల మౌలిక అస్తిత్వాన్ని దెబ్బతీసేలాగా కనిపిస్తున్నాయి. ఈ మధ్యన సరళీకరణ ప్రపంచీకరణ విధానాలు ముమ్మరం కావడంతో గిరిజన ప్రాంతంలోని సహజ వనరులపై దాడి ఎక్కువ అవుతుంది గిరిజనులు నిరాశ్రయాలు అవుతున్నారు సరళీకరణ అనంతరం గిరిజనుల జీవన విధానాలను పరిశీలిస్తే ఆదివాసుల జీవితాలు దుర్భరంగా మారాయి.

పాడేవారిని బట్టి, పాడే సందర్భాన్ని బట్టి పాటలోని విషయాన్ని బట్టి, జానపద గేయాలను కథ గేయాలను రకరకాలుగా వివిధ పరిశోధనలకు విభజించి వర్గీకరించారు. జానపదగాయకులలో చాలామందికి పాట పాడడం ఒక వృత్తి కాదు, పొలంలో పనిచేస్తూ పాడవచ్చు ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటూ పాడవచ్చు వెన్నెల్లో కోలాటం ఆడుతూ పాడవచ్చు ఇవన్నీ వృత్తిగా కాక ప్రవృత్తిగా పాడేవి శ్రామిక గేయాలు కొటంబిక గేయాలు, స్త్రీల పాటలు ఈ కోవకు చెందుతాయి. ఇలా కాకుండా పాడటమే వృత్తిగా ముఖ్య జీవన ధారంగా ఉన్నవాళ్లు పురాతన కాలం నుంచే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ భారత దేశమంతా ఉన్నట్లు కొంతమంది పరిశోధకులు తెలిపారు. వీరిని జానపద వృత్తి గాయకులు అని వ్యవహరించడం జరుగుతుంది. దాదాపు 40 కులాల వృత్తి గాయకులు ఈనాటికి మన రాష్ట్రంలో కనిపిస్తూన్నారు. కూలి పని వంటివి చేస్తున్న నేటికీ వారి ప్రధాన వృత్తి కథ గానమే.

ఈ విధంగా కోయ గిరిజనుల కుల పురాణాలను గేయ రూపంలో డోలు వాయిద్యాలతో చెప్తూ కోయ గిరిజనులను ఆశ్రయించి జీవిస్తూఉన్నారు డోలి, పట్టడలు. వీరు దాతృ కులమైనటువంటి కోయల కర్మకాండలో, పెళ్లిళ్లలో, పండుగలలో ,జాతరలో, డోలు వాయించడం గేయ రూపంలో కుల పురాణం చెప్పడం జరుగుతుంది. మీరు కూడా కోయిల లాగానే చెప్పుకుంటూ అటవీ ప్రాంతాలలోనే వాగులు,

వంకలు, వెంబడే దాతృకులంను ఆశ్రయించి జీవిస్తున్నారు వీరి ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో పరిశీలించినట్లయితే వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లా , ఖమ్మం జిల్లాలో నివసిస్తున్నారు.

## కోయ, ఆశ్రిత, జాతులు:

ఆశ్రిత జాతులను స్థూలంగా చూస్తే పాట పాడుకుంటూ పొట్టపోసుకునే వాళ్ళందరూ ఆయా దాతలకు ఆసృతులే అవుతారు వీరు ప్రధానంగా యాచకులే వృత్తి గాయకులందరినీ రెండు రకాలుగా విభజించవచ్చు

1. నియత శ్రాయం లేనివారు
2. నియత శ్రాయం ఉన్నవారు

మొదటి రకం వారు కులమతాలతో ప్రమేయం లేకుండా అందర్నీ అశ్రయించి జీవిస్తారు. ఉదాహరణకు గంగిరెద్దులవారు, పాములవారు, కాటికాపులవారు , వీరు గ్రామానికి వస్తే ఆ గ్రామంలో అన్ని ఇండ్లలో అన్ని ఇళ్లకు వెళ్లి అందరి వద్ద పాడి ఇచ్చింది తీసుకుని తీసుకెళ్తారు వీరికి కుల మత ప్రమేయం లేకుండా అందరినీ అశ్రయించి జీవిస్తారు మీరు అన్ని గ్రామాలకు వెళ్లకుండా కొన్ని గ్రామాలను వారి యాశించేలనే విషయం వారికి రాగి పలకపై రాసి ఉంటుంది.

రెండో రకం వృత్తి గాయకులు కేవలం వారికి నియతమైన ఒకే కులం వారిని అశ్రయించి జీవిస్తారు వీరికి వారి దాతలకు సాంప్రదకరమైన నియమ నిబంధనలు ఉంటాయి. వీరు తమ కులాల వారి ఇళ్లకు తప్ప ఇతరుల ఇళ్లకు వెళ్ళరు ఇలా ఒకే కులాన్ని నియతంగా ఆశ్రయించి జీవించే కులాల వారిని ఈ వేషంలో ఆశ్రిత జాతులు అనే వివరించడం జరుగుతుంది. డోలి వడ్డెర గిరిజనులు వీరికి దాతృకుల దాతలకు సాంప్రదకరమైన నియమా నిబంధనలు ఉండటమే కాకుండా ఇతర కులాల వారిని ఆశించకుండా ఇతర కులాల ఆశ్రితుల లాగా కులాన్ని అడుక్కోకుండా నిబంధనలు ఉంటాయి.

## ఆశ్రిత వ్యవస్థ:

ఒక కులం వారిని మరొక కులం వారు ఆశ్రయించి మంచితనం చేస్తూ జీవించే ఈ ఆశ్రిత వ్యవస్థ ఎప్పుడు మొదటిసారిగా ఏర్పడింది, ఎ సామాజిక చరిత్రక నేపథంలో ఏర్పడింది అనేది సూటిగా సమాధానం దొరకని ఆలోచనలు రేకిస్తూంచే ప్రశ్నలు. ఆశ్రిత జాతులవారి కథా సాహిత్యంలోని వారి ఆచారాలను బట్టి ఇతర సాక్షాలు ఆధారంగా నిర్ణయించడమే గాని ఆశిస్తూ వ్యవస్థ ఎప్పుడు ఎలా ఏర్పడిందో చారిత్రకంగా నిరూపించడం సాధ్యం కాదు. వంశకీర్తనం వ్యక్తికీర్తనం ఎక్కువగా అవసరం అయింది. ఆశ్రిత గాయకుల అవసరం మొదటిసారిగా ఏర్పడింది.

## ఆశ్రిత జాతుల సాంప్రదాయం:

ఈ అన్ని ఆశ్రిత జాతుల వారికి దాదాపు ఒకే విధమైన వ్యవస్థ ఉండటం దాతృకులాల వారితో సంబంధాలు నిర్ణయమై ఉండటం, ఆశ్చర్యమే అయినా వీరందరికీ ఒకే విధంగా ఉన్నా ఈ వ్యవస్థను ఆశ్రిత వ్యవస్థ అని మనం వ్యవహరించవచ్చు ఈ ఆశ్రిత సాంప్రదాయంలో ముఖ్య లక్షణాలను క్రింది విధంగా మనం చూడవచ్చు.

## నియతాశ్రయం:

ఆశ్రిత సాంప్రదాయంలోని ముఖ్య లక్షణాలలో ఇదొకటి. ప్రతి ఆశ్రిత కులం వారికి పట్టికలో చూపిన విధంగా ఒకే దాతృకులం ఉంటుంది మీరు వారి దానాలు తప్ప మరొకరి దానాలను స్వీకరించారు మీరు దాతృ కులం కోసమే కథగానం చేస్తారు వీరి కథగానం కూడా దాతల ఇళ్ల ముందే కర్మకండాలలో కుల పురాణం యొక్క కథగానం జరుగుతుంది. జాతరలలో దేవుని పడిగల గూర్చి పురాణ గదలను చెప్తారు కానీ ఇతర స్థలాలలో పాడటానికి సాధారణంగా వీరు ఒప్పుకోరు. బహిరంగ సామూహిక ప్రదర్శనలు కూడా ఆతృ కులాల గుంపుల కోసమే చెప్తారు ఈ ఆచారాన్ని గట్టిగానే పాటిస్తారు దాతృకులాల వారు ఎదురుగా లేనిదే

కదాగానం చేయరు వారి కథగాన ప్రక్రియను మరొకరి కోసం ఉపయోగించరు బయటి వారి ఎవరైనా దానం చేయబోయిన అది దాతల చేతుల మీదుగా స్వీకరిస్తారే కానీ వారికి ఇతరుల సహాయం తీసుకోరు ఈ ప్రధాన లక్షణమే వీరిని ఆశ్రిత జాతులుగా చేస్తుంది.

## కాలనీయతి, మీరాశి హక్కులు:

మిగతా వృత్తి గాయకులు ఆశ్రిత జాతులవారు అనగా బిక్షకులు, గంగిరెద్దులవారు, పాములవాడు వంటి వారు ఏ సమయంలోనైనా ఇళ్లకు వెళ్లి ఆశించవచ్చు కానీ ఈ డోలి, పట్టడలు మాత్రం సాధారణంగా వంటలు ఇంటికి చేరే సమయంలో మాత్రమే దాతల ఇళ్లకు వెళ్లి యాసించేవారు మిగతా కులాల ఆశ్రిత జాతుల వారికి మిరాశి హక్కులవా అనగా ఎవరైనా ఈ గ్రామానికి వెళ్లి కథాదానం చేయటానికి వీల్లేదు కొన్ని ఆశ్రిత కుటుంబాల వారికి కొన్ని గ్రామాలు యాసించి అనుభవించే హక్కులు ఉంటాయి.

## కోయ గిరిజనులలో శిశు జననం నుండి నామకరణ వరకు కార్యక్రమాలు:

ఈ డోలి, పట్టెడ కోయ గిరిజనులలో వారి ఇళ్లలో శిశువు జననం జరిగినప్పుడు వారి ఆచరించే ఆచారాలు ఎంతో ఉన్నతంగా మనకు కనిపిస్తాయి చాలా మంచిగా మనకు కనిపిస్తాయి శిశువు తల్లి గర్భం నుండి బయట ప్రపంచంలోకి అడుగు పెట్టినప్పుడు శిశువును శుభ్రంగా కడిగి తర్వాత తల్లి కొరకు మరియు శిశువు కొరకు ఇంటి ముందరగానే ఇంటి పక్కన ప్రత్యేకంగా తల్లి శిష్యుల కొరకు స్నానాలు గది ఏర్పాటు చేసి అక్కడ చిన్న గుంటను ఏర్పాటు చేస్తారు నీరు కూడా బయటికి పోకుండా అక్కడే ఇంకడానికి కుంటను తీస్తారు ప్రతిరోజు శిశువు మరియు తల్లి అక్కడే స్నానం చేస్స్తారు అదే రోజు ఇంటి గుమ్మం ముందు వేప కొమ్మలు జీడి కొమ్మలు ఉంచుతారు ఇది వారి యొక్క సాంప్రదాయం దీనిలో ఆయుర్వేదికంగా ఇది నిజంగానే అలా ఆకులు పెట్టడం వల్ల చెట్టుకొమ్మలు పెట్టడం వల్ల ఎలాంటి క్రిమ్ కీటకాలు రకుండా ఉంటాయి అదే కాకుండా శిశువుకు తల్లికి స్నానం చేయడానికి వేడి నీళ్లలో వాయిలాకులు వేసి వేడి చేస్తారు ఆ నీటితో తల్లి స్నానం చేయడం వల్ల డెలివరీ అయినప్పుడు ఒంటినొప్పులు వస్తాయి కాబట్టి ఆ నొప్పులను తగ్గించడానికి వాయిలాకు ఆయుర్వేదికంగా పనిచేస్తుంది అందుకోసం ఆ నీటిలో వాయిలాకు చేసి బాలింతలకు స్నానం చేయిస్తారు

**3.రోజులకు:** మూడోదుల స్నానం శిశువు జన్మించిన మూడు రోజులకు పిల్ల తల్లికి స్నానం చేయించి ఆ స్నానపు దగ్గర ఒక కొబ్బరికాయ కొట్టించి ఇష్టం వచ్చిన దేవతలకు కోడిని మొక్కి అదే రోజు ఇంటిలోకి ప్రవేశం ఉంటుంది.

**5.రోజులకు:** ఐదువందల స్నానం అంటే కుండ ముట్టియడం శిశువు జన్మించిన ఐదు రోజుకు శిశువుకి తల్లికి స్నానం చేయించి కొత్త బావికుంట దగ్గర ఇష్ట దేవతలకు కోడిని మొక్కి కొబ్బరికాయ కొట్టిస్తారు ఆరోజు తల్లికి కొండముట్టియడం జరుగుతుంది.

**11వ రోజులకు:**

11వ దుల స్నానం అంటే నీళ్లరేవు తొక్కియడం శిశు జన్మించిన 11 రోజులకు 11వ దుల స్నానం నీళ్లరేవు వాగు దగ్గర గాని బావి దగ్గర కానీ శిశువుకి తల్లికి స్నానం చేయించి కొబ్బరికాయ కొట్టిస్తారు దీనిని నీళ్లరేవు తొక్కియడం అంటారు.

## నామకరణం:

శిశువు జన్మించిన 21వ రోజుకు తల్లికి శిశువుకి స్నానం చేయించి బంధువులను పిలిచి మేనమామతో మంచి పేరును పెట్టించి పిలిపించి కోళ్లను కోసి బంధువులకు భోజనం పెట్టించి ఆ రోజు నుంచి మేనమామ పెట్టిన పేరుతో పిలుస్తారు

**పెళ్లి వివాహకార్యక్రమాలు:** కోయ గిరిజనులలోని కొన్ని వర్గాల కోయల మాదిరిగానే డోలి, కోయ గిరిజనలు సంస్కృతి సాంప్రదాయాలు ఉంటాయి అట్లాగే వివాహ సంబంధించిన విషయాలకు వస్తే డోలి, కోయ గిరిజనులలో నాలుగు రకాల వివాహ పద్ధతులు ఉంటాయి.

1. పరస్పర చర్చల ద్వారా వివాహం
2. ప్రేమ వివాహాలు
3. ఎత్తుకుపోవడం ద్వారా చేర్చుకునే వివాహం
4. సేవలు ద్వారా వివాహ సంబంధాలు వెనుకటి రోజుల్లో ఆచారం ఉండేవి కానీ ఈ నాటి కాలంలో ప్రేమ వివాహాలు మరియు పెద్ధ మనుషుల రెండు కుటుంబాల పరస్పర చర్చల ద్వారా అబ్బాయి అమ్మాయి ఇష్టం ఇష్టంతో వివాహ సంబంధాలు ఏర్పరచుకుంటున్నారు రక్తసంబంధంగా దగ్గర బంధుత్వాల ద్వారా మేనరికం పెళ్లి సంబంధాలు కుదరచుకుంటున్నారు. ఇంటిపేరు గొట్టు గోత్రాల తెలుసుకొని పిల్లలు అడగటానికి వెళితే ఆ పిల్ల తల్లిదండ్రులు వివరాలు తెలుసుకొని ముఖ్యంగా పిల్ల యొక్క తల్లి ఎవరిఆడబిడ్డ కూడా తెలుసుకొని కుల పెద్ధలతో పాటు 5 లేదా 11 మంది పెద్ధమనుషులు పేరంటాలు కలిసి బేసి సంఖ్యగా పిల్ల ఇంటికి వెళతారు. వారి వారి కుటుంబాల పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకుంటారు సంబంధం నచ్చితేనే అమ్మాయి తరఫు వారు భోజనం పెడతారు భోజనం పెట్టకపోతే పెళ్లి కుదరలేదని అర్థం నచ్చితే భోజనం పెట్టి అబ్బాయి తరఫున వారిని సాగనంపి మంచి ముహూర్తం పెట్టుకుంటారు ఈ విధంగా ఈ కోయ జాతుల వారిలో వివాహ సంబంధాలు ఆనాడు ఏర్పడ్డాయి.